



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

22 మే 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# కనీస వేతనాలు భారీగా పెంపు!

- కార్మికుల కనీస వేతనాల పెంపు.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికులకు లబ్ధి
- అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్,స్కిల్డ్, హైస్కిల్డ్‌గా కార్మికుల విభజన
- కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా వేతనాల ఖరారు
- కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామన్న ముఖ్యమంత్రి
- గల్ఫ్ కార్మీకులకు సంబంధించి మంచి పాలసీతో వస్తామని వెల్లడి




హైదరాబాద్: రాష్ట్రంలోని 1.11 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించి వారు పనిచేసే గ్రామీణ/పట్టణ ప్రాంతాల ఆధారంగా వారి వేతనాలను సవరించింది. జూన్ 1 నుంచి ఈ కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు గ్రామీణ, పట్టణ అనే రెండు జోన్లు ఉండగా, తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు

2 లో



# రైల్వే నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తాం

- రైల్వే మంత్రితో ప్రత్యేకంగా భేటీ అయిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలో 42 ప్రధాన స్టేషన్ల అభివృద్ధిపై సమగ్ర చర్చ
- కొత్త లైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై సమీక్ష

2 లో



# పొదుపు పేరుతో చెప్పేవన్నీ సోది కబుర్లే

- చంద్రబాబు మాటల్ని ఆయన పుత్రుడు, దత్తపుత్రుడు వినరు
- ఒక్కొక్కరికి ఒక్కో ప్రైవేటు చాపర్.. ఒక్కో ప్రైవేటు విమానం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

అమరావతి: పొదుపు చర్యల పేరుతో చంద్రబాబు చెప్పేవన్నీ సోది కబుర్లేనని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా

## గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్..

# త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్

- ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా ప్రాజెక్టుల గ్రౌండింగ్
- 2028 చివరినాటికి ప్రాజెక్టులు ప్రారంభించేలా కార్యాచరణ
- మంత్రుల కమిటీ, అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సీఎం
- పెట్టుబడిదారులకు సింగిల్ పోర్టల్ ద్వారా సేవలు
- భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యం
- గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్ – త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్
- 23 నెలల్లో ఏపీకి 756 ప్రాజెక్టులు, రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర యువతకు 21.20 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు
- ఎంఓయూలు, ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల గ్రౌండింగ్ ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా జరగాలని, డిసెంబర్ 2028 కల్లా ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రుల కమిటీ, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపాలన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రుల కమిటీ తీసుకున్న చర్యలు,

మిగతా 2లో





# కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి

- పంట కొనుగోలు సంక్షోభంపై సీఎం మొద్దునిద్ర
- రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదు
- సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ

2 లో

# ధరణి' తిప్పలు తప్పిస్తున్నాం..

- నాడు దొరల గడీల్లో.. నేడు పేదల చేతుల్లో పట్టాలు
- ప్రజాదర్బార్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

2 లో






2 లో

# రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్

- తల్లిని, చెల్లిని తరిమేసి బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్ అంటూ లోకేష్ ఫైర్
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ
- 2029లోపు కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని హామీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ఫేక్ ఖాతాలతో కుట్ర
- గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

# నిప్పుల కొలిమిలా ఏపీ

- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు
- వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక



2 లో



# కొత్త సంస్కరణలను తెద్దాం


- ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం చర్యలు తీసుకోండి
- శతవసంత స్వాతంత్ర్య దినోత్సవాల కల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవ్వాలి
- మంత్రి మండలి సమావేశంలో ప్రధాని మోదీ దిశానిర్దేశం
- నాలుగున్నర గంటలపాటు సుదీర్ఘంగా సాగిన కేబినెట్ భేటీ

న్యూఢిల్లీ: దేశం శత వసంత స్వాతంత్ర్య దినోత్సవాలు చేపట్టే 2047 ఏడాదికల్లా సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా కీలక మంత్రిత్వ శాఖలు సమిష్టిగా ముందుకు సాగాలని ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశంచేశారు. ఇందుకు నాలుగున్నర గంటలపాటు సుదీర్ఘంగా సాగిన కేంద్ర మంత్రిమండలి సమావేశం వేదికగా నిలిచింది.

# కరాటే పై చిన్నారులకు ఆసక్తి.. కరాటే లో ప్రతిభ కనబరుస్తున్న -బండారు ధన్వీర్ సాయి

**- ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుంది తల్లిదండ్రుల అభిప్రాయం.!**

**- మాస్టర్ సమక్షంలో పిల్లలు కరాటే నేర్చుకోవడం సంతోషంగా ఉంది-- బండారు మనుదీప్**





**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో** చిన్నారుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచేందుకు టైక్వాండో కరాటేలో శిక్షణ ఇవ్వడం, కరాటే పై చిన్నారుల ఆసక్తి కనబరుస్తున్నారు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు వేసవి సెలవుల్లో రోజు ఉదయాన్నే కరాటే నేర్పిస్తున్నారు. చిన్నారులు టైక్వాండో నేర్చుకోవడం పై ఆసక్తిని పెంచుకుంటు న్నారు చిన్నారులు, నేర్చుకునే విధానాన్ని బట్టి వారిని ప్రోత్సహిస్తు న్నారు. ఈ కరాటే శిక్షణ క్రీడలకు, యోగ, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్ తోపాటు ఆత్మరక్షణ కు ఉపయోగపడు తుందని వేసవి సెలవుల్లో శిక్షనిస్తున్నారు, మాస్టర్ సమక్షంలో కరాటే నేర్చుకోవడం సంతోషం గా ఉందని భ్రమరాంబికా ప్రాపర్టీస్ సి ఎండి బండారు మణిదీప్ తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. పిల్లల శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు

# రామ్మోహన్ సగర- కౌసల్యలను సన్మానించిన రాష్ట్ర సగర సంఘం నాయకులు

**- కుమారస్వామి సగర- విద్యాసాగర్ లకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాది రామ్మోహన్ సగర**





**వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో** హయత్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన న్యాయవాది రామ్మోహన్– కౌసల్య దంపతులను సన్మానించిన తెలంగాణ సగర సంఘం కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమ్మడి వరంగల్ మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, రామ్మోహన్ సగర నివాసానికి విచ్చేసి రామ్మోహన్ –కౌసల్య లను ఘనంగా సన్మానించారు అనంతరం రామ్మోహన్ సాగర్ ఇరువురిని హయత్ నగర్ లోని ఆఫీసుకు ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు నాపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా రామ్మోహన్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సగరులకు సగర అభివృద్ధికి కృషి వడ్లకొండ కుమారస్వామి సగర కృషి చేస్తున్నాడని మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు

# కొత్త సంస్కరణలను తెద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలోని ప్రధానమంత్రి నూతన కార్యాలయం( సేవా తీర్థ)లో గురువారం సాయంత్రం ఐదు గంటలకు ప్రధాని మోదీ అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం మొదలై గంటల తరబడి కొనసాగింది. ఢభవిష్యత్ సంస్కరణల మీదనే మంత్రులంతా దృష్టిసారించాలని, అప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి ఫలాలను ప్రజలు అందుకోగలరని మంత్రులకు మోదీ కర్తవ్యబోధ చేశారు. 2047 ఏడాదికల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు అవలంభించాల్సిన విధానాలు, అమలుచేయాల్సిన సంస్కరణల చిట్టాను మోదీ మంత్రుల ముందు పెట్టారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. “కొత్త సంస్కరణలు తెద్దాం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంతోపాటు సులభతర జీవనాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా మంత్రులంతా ఉమ్మడిగా పనిచేయండి. ప్రజల జీవితాలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడడమే మన ప్రథమ కర్తవ్యం. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి ప్రజలు గరిష్టస్థాయిలో ప్రయోజనం పొందేలా చర్యలు చేపట్టండి. గతంలో చేసిన పనుల గురించి వెనక్కి తిరిగి చూసుకునే సమయం లేదు. చేయాల్సిన కార్యాల మీద దృష్టిపెట్టండి. ఈ ఏడాదే అధికారంలోకి వచ్చామనే నూతనోత్సాహంతో పనిచేయండి. ఈ ఏడాది పూర్తిగా భవిష్యత్ లక్ష్యాలు, సాధించాల్సిన విజయాలపైనే దృష్టిసారించండి. సుపరిపాలనే శ్వాసగా పనిచేయండి. ప్రభుత్వ పనుల్లో పెండింగ్ అనే మాటే వినపడొద్దు”అని మంత్రులకు మోదీ సూచించారు.ఈ భేటీలో కేబినెట్ మంత్రులతోపాటు సహాయక మంత్రులు, స్వతంత్రహోదా ఉన్న సహాయక మంత్రులు సైతం పాల్గొన్నారు. ఈ ఏడాది అందరు మంత్రులతో జరిగిన తొలి భేటీ ఇదేనని తెలుస్తోంది. ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు చేపడుతున్న చర్యలు, పథకాల అమలుతీరును, మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులు ప్రధానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొత్తంగా 9 మంది కార్యదర్శులు ఇందులో భాగస్వాములయ్యారు. అన్ని శాఖల సమగ్ర పనితీరుపై కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్ మరో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నీతీ ఆయోగ్ సభ్యుడు రాజీవ్ గౌబా సైతం ఇందులో పాల్గొన్నారు. కీలక పశ్చిమబెంగాల్‌తోపాటు అస్సాం శాసనసభ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం తర్వాత తొలిసారిగా ఈ భేటీ జరగడంతో ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో చోటుచేసుకునే అవకాశముందని వార్తలొచ్చాయి. కానీ ప్రభుత్వ ప్రతిష్టా త్మక పథకాల పనితీరు, లోటుపాట్లు, మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై ఈ భేటీలో సమీక్షించినట్లు తెలుస్తోంది. వీటితోపాటే ఇటీవల ఐదు దేశాల పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని పర్యటన విశేషాలు, మిత్రదేశాలతో దౌత్య బంధం బలోపేతం, కీలక ఒప్పందాలు, పశ్చిమాసియా సంక్షోభం అంశాలపై మంత్రులకు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విడిగా బ్రీఫింగ్ ఇచ్చారని తెలుస్తోంది.

# గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్.. త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత కార్యాచరణ, భవిష్యత్ ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన మొత్తం 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు రంగంలో ఏవియేషన్ ప్రాజెక్టులను ఆకర్షించేలా చర్యలు చేపడతామని లోకేష్ చెప్పారు. పెట్టుబడుల సాధనలో దేశంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఏపీ పేరు మార్మోగుతోందని, ఎంఎస్ఎంఈల అనుమతులు, ఇతర వివరాలను త్వరలోనే వెబ్ సైట్ ద్వారా అందిస్తామని లోకేష్ తెలిపారు. ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతుల వివరాలు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భూ కేటాయింపుల్లో మొదటగా పర్యాటక ప్రాజెక్టులకు, తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యత కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. టూరిజం, ఐటీ లాంటి ప్రాజెక్టులకు వినూత్నంగా మల్టీ పర్పస్ భవనాల నిర్మాణం చేపట్టే ఆలోచన చేయాలని సూచించారు. సూర్యలంక బీచ్ ఫ్రంట్ ను గోవా ప్లస్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు తమ కార్యకలాపాలు 18 నెలల్లో ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఏపీ నిర్దేశించుకున్న 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలని సీఎం అన్నారు. అయితే ఇప్పటికే 99 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించేలా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం అన్నారు. 2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా నిరంతరం పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మాణం, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. నౌకా నిర్మాణ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. గడచిన 30 ఏళ్లుగా ఏపీలో భూసేకరణ గురించి వివాదాలు ఏర్పడలేదనిడరైతులకు, పరిశ్రమలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా భూ సేకరణ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

‘రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీరప్రాంతాల్లో సముద్రంలోకి కాలుష్య కారకాలను విడిచిపెట్టకుండా చూడాలని అన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు వంటి బీచ్ ప్రాంతాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండాలన్నారు. కాలుష్యాన్ని సముద్రంలోకి విడిచిపెడితే భవిష్యత్తులో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేసే విషయంలోనూ త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ రైట్ టూ బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తీసుకురావాలని నమోదు చేసుకుని పరిశ్రమ ప్రారంభించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల్లో తయా రయ్యే ఉత్పత్తులు నాణ్యతపై దృష్టి పెట్టాలని.. ప్రోడెక్టు పర్ఫెక్షన్ పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ప్రాజెక్టులను సాకారం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం అన్నారు.

# ధరణి’ తిప్పలు తప్పిస్తున్నాం..

సత్తుపల్లి: గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాలతో పేదలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా.. భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నాడు దొరల గడీల్లో బందీ అయిన భూరికార్డులను విడిపించి, భూములపై పేదలకు సర్వాధికారాలు కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో గురువారం ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’లో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల ప్రజల నుంచి ఆయన దరఖాస్తులు, వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. రూపాయి లంచం లేకుండా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాక, నిర్మాణంలో దశల వారీగా ప్రతీ సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇళ్లలో 1.5 లక్షల ఇళ్లు పూర్తికాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు పూర్తి చేస్తామన్నారు. అంతేకాక జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతుందని చెప్పారు. అర్హులైతే చాలు గులాబీ కార్యకర్తలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఇళ్లు రాని పేదలు బాధపడొద్దని.. విడతల వారీగా అందరికీ మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, కలెక్టర్ దివాకర టి.ఎస్. తదితరులు పాల్గొన్నారు.

# కేబినెట్ మీటింగ్‌లోనైనా కళ్లు తెరవండి

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అరాచకత్వం పరాకాష్టకు చేరిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటను కొనే దిక్కులేక రెండు నెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నా సర్కారుకు చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. ఈ నెల 23న జరిగే కేబినెట్ మీటింగ్‌లోనైనా పంట కొనుగోళ్లలో నెలకొన్న సంక్షోభంపై ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడి పరిష్కారం చూపాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ శుక్రవారం లేఖ రాశారు. ‘ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రతీ రోజూ ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు పడుతున్న రైతులు గుండె పగిలి కుప్ప కూలుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ధైర్యంతో బతికిన అన్నదాత కాంగ్రెస్ పాలనలో ఆత్మ విశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డాడు. రైతులకు రక్షణగా కేసీఆర్ అమలు చేసిన పథకాలను రేవంత్ ఒక్కొక్కటిగా పాతరేసి రైతుల వెన్ను విరించారు. రైతుభరోసా ఎగవేసినా, యూరియా కష్టాలు అధిగమించి రైతులు పండించిన పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు’అని కేటీఆర్ మండిపడ్డారు. ‘పంట కొనుగోలు చేసే నాథుడు లేక రైతులు తమ పంటలను తగుల పెట్టుకుంటున్నారు. రెండు నెలలుగా నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోరో జరగని రహదారి లేదు. పగలూరాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప పరిపాలనపై సీఎంకు పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారింది. రోడ్లపై జరుగుతున్న నిరసనల నుంచి తప్పించుకునేందుకు మంత్రులు హెలికాప్టర్‌లో షికార్లు కొడుతున్నారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనూ రైతులు రోడెక్కి నిరసన తెలపడం రాష్ట్రంలో నెలకొన్న సాగు సంక్షోభానికి అద్దం పడుతోంది. కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత, క్వింటాల్‌కు పది కిలోల తరుగు, గన్నీ బ్యాగులకు రూ.50 డిపాజిట్ వంటి సమస్యలను తీర్చేవారే లేరు.

# పొదుపు పేరుతో చెప్పేవన్నీ సోది కబుర్లే

ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానమిస్తూ.. ‘చంద్రబాబు చెప్పే మాటలు ఆయన కొడుకు, దత్తపుత్రుడు వినరు. ఒక్కొక్కరికీ ఒక్కో ప్రైవేటు చాపర్.. ఒక్కో ప్రైవేటు విమానం ఉన్నాయి. గన్నవరం, హైదరాబాద్ ఎయిర్ పోర్టులకు వెళ్లి చూస్తే 3 విమానాలు, 3 చాపర్‌లు కన్పిస్తాయి. ఇంధన పొదుపు పేరిట వాళ్లు చెప్పేవన్నీ సోది కబుర్లే. ఇవేమీ వాళ్లకు వర్తించవు. ఆ సోది వినమని ప్రజల చెవిలో పువ్వులు పెడతారు’ అని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి (మీడియా వ్యవహారాలు) పూడి శ్రీహరి అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ బదులిస్తూ.. ‘ప్రజాస్వామ్యంలో ఏదైతే విత్తుతామో అవే పండుతాయి. మీరు ఈ పొద్దున ఏం చేస్తున్నారో రేపొద్దున ఇవన్నీ వాళ్లకు చుట్టుకుంటాయి. ఈ రాష్ట్రంలో ప్రతి పోలీస్ సోదరుడికి విజ్ఞప్తి చేస్తున్నా.. చంద్రబాబు ప్రలోభాలకు లొంగి, చంద్రబాబుపై భయంతోనో ఆయన చెప్పినట్టు చేయకండి. వీటన్నిటిపై విచారణలు జరుగుతాయి. ఎవరెవరు తప్పులు చేశారో ఆ తప్పులపై విచారణ జరుగుతుంది. ఆ తప్పులు చేసిన అధికారులందర్నీ చట్టం ముందు నిలబెడతాం. రిటైరైనా, సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొస్తాం. లుకౌట్ నోటీసులు కూడా ఇచ్చి తీసుకొస్తాం. గవర్నెన్స్‌లో ఉన్నవాళ్లు కచ్చి తంగా వేసే ప్రతి అడుగు రేపొద్దున అదే తమకు చుట్టుకుంటే ఎలా అనేది ఆలోచన చేయాలి. అడుగులు వేయాలి. ఇప్పుడు దేవుడిచ్చి న అవకాశం ప్రజలకు మంచి చేయమని చంద్రబాబును ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టారు. ఆ స్థానాన్ని ప్రజలకు మంచి చేసేందుకు ఉపయోగించాలే తప్ప కక్ష తీర్చుకునేందుకు, లేకపోతే మీకు వ్యతిరేకంగా మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి వాళ్ల జీవితాలను నాశనం చేయాలని చూడటం దుర్మార్గం. అందుకే పోలీసులకు కూడా చెబుతున్నా రేపొద్దున మీరు ఇరుక్కుంటారు. చంద్రబాబు ప్రలోభాలకు లొంగవద్దు’ అని స్పష్టం చేశారు.

# నిప్పుల కొలిమిలా ఏపీ

ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ఓయూ సీఈ --స్మార్ట్‌బ్రిడ్జ్ మధ్య అవగాహన ఒప్పందం

### విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21....ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల, స్మార్ట్‌బ్రిడ్జ్ సంస్థ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు, అనుభవాత్మక అభ్యాస (ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్) కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఒప్పందం ఓయూ సీఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో స్మార్ట్‌బ్రిడ్జ్ తరఫున వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్) ఎస్. శ్రీదేవి, లీడ్ యాక్సిలరేటర్ (రోబోటిక్స్ ఌ ఐఓటీ) డా. డి. నరేందర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిద్ధాంతపరమైన విద్యతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని అందించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో వారు సిద్ధమవుతారని పేర్కొన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ వ్యవస్థాపకుడు, సీఈఓ కె. అమరేందర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ నిపుణుల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులు, పరిశ్రమ ఆధారిత శిక్షణా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు పెరగడంతో పాటు వారి వృత్తి అభివృద్ధికి కూడా గణనీయమైన దోహదం అందనుంది.



## ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు గురు వారం రోజు బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాయికల్ మండలంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతులలేమి, తరుగు పేరుతో క్వింటాల్కు 8 కిలోల ధాన్యం కటింగ్ ల పై జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపాదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు తక్షణమే వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున రాయికల్ మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షులు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, సాయిరాజ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, సింగని సతీష్, కార్యదర్శి నల్ల శేఖర్, సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, తోపరపు ప్రశాంతి సురేష్, సుమన్, నాయకులు బోడుగం శ్రీకాంత్, కనికరపు రాజేష్, బీమలింగం, ఆర్మూర్ నరేందర్, గోపాల్, రాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు ఆదం విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21..సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఆదం విజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని లాలాపేటకు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకుడు ఘర్ష మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించిన ఘర్ష మోహన్ రావు, ఆదం విజయ్ కుమార్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సంపత్, చందుపట్ల సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ లో యువకుడి ఆత్మహత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మంగళారపు లక్ష్మణ్ తండ్రి లింగన్న 29 సంవత్సరాలు అనునతను గత కొంతకాలంగా స్థిరమైన ఉద్యోగం లేనందువల్ల పెళ్లి సంబంధాలు కుదరక డిప్రెషన్కు లోనై జీవితంపై విరక్తి చెంది తేదీ 20 5 2026 రోజున రాత్రి సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని తండ్రి మంగళారపు లింగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ.ఎస్.ఐ దేవేందర్ తెలిపినారు.



## మాణికేశ్వర్ నగర్ లో ఘనంగా దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21...దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మాణికేశ్వర్ నగర్ లోకాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. యువత సాధికారత, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ వేముల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కె. నరసింహ, ఆలకుంట గణేష్, బి. వెంకటేష్, గండికోట వెంకటేష్, గండికోట కుమార్, వరికుప్పల రవి, లింగయ్య, వరద రాజా, అనిల్ కుమార్, కిషోర్ యాదవ్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# లారీలు రావడం లేదు రైతులు ఆందోళనలో ఉన్నారు

### మొక్కజొన్న ధాన్యం సెంటర్ పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 22

జగిత్యాల జిల్లా రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న ధాన్యం సెంటర్ మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. మార్కెట్ లో ధాన్యం 40,000 క్వింటాల్ ఉంది తూకం వేసినవి 20,000 సంచులు ఉన్నాయి అని తెలుసుకున్న జీవన్ రెడ్డి మార్కెట్ లో ధాన్యం పరిశీలించారు. సంబంధిత జిల్లా అధికారి రెవెన్యూ కలెక్టర్ గారితో ఎండీ మార్క్‌ఫెడ్ డీఎమ్ మార్క్‌ఫెడ్ తో ఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...మార్కెట్ లో 20,000 సంచులు తూకం వేసినవి ఉన్నాయి. లారీలు రావడం లేదు రైతులు ఆందోళనలో ఉన్నారు. మేము రోడ్డు ఎక్కితే రాజకీయం అంటారు కల్లాలలో ధాన్యం అలాగే ఉంది. మాకు సమస్య పరిష్కారం కావాలి లారీలు రోజుకు 4 వస్తేనే కానీ ధాన్యం తూకం కాదు. జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు కనీసం ఫోన్ కూడా లేపడం లేదు. రైతులు ఆందోళనలో ఉన్నారు. లారీలు వచ్చేలా చూడాలని మేజ్ పరిమితి కూడా పెంచుతాం అని ఎండీ తెలిపారు. గోదాముల కేటాయింపు లారీల సమస్య తీవ్రంగా ఉంది అని అధికారులకు తెలిపారు. జగిత్యాలలో మార్కెట్ లో వెజ్ అండ్ వారితో పాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు గారు, మున్సిపల్ చేర్మెన్ రవి, యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి, మరియు వివిధ హోదాలో ఉన్నా నాయకులు పాల్గొన్నారు.



నాన్ వెజ్ మార్కెట్ గోదాములు అందుబాటులో ఉన్నాయి కానీ వాటిని వాడడం లేదు. మార్కెట్ గోదాములు కాంట్రాక్టరు తన అవసరాలకు వాడుతున్నారు. గోదాములు ఎక్కడ ఇచ్చిన ధాన్యం రవాణా చేయాలని జీవన్ రెడ్డి సూచించారు. అధికారులు తూకం చేస్తాం లారీలు వచ్చి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జీవన్ రెడ్డితో తెలిపారు.

# యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు 21 ఏళ్ల కు ఉన్న ఓటు హక్కును 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆధునిక భారతావనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సర్పంచులు ప్రసాద్, భారతపు రాజేష్, పరచ శంకర్, అంజి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, నాయకులు కోల శ్రీనివాస్, బాపురపు



నర్సయ్య, తంగేళ్ల రమేష్, గన్నే రాజరెడ్డి, తలారి రాజేష్,కడకుంట్ల లక్ష్మీనారాయణ, శివ, రమేష్, బోదాసు జలపతి, కైరం స్వామి, చంద్ర తేజ, కృష్ణయ్య, నిగ భూమేష్, మధు, భూమయ్య, రెబ్బాస్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ సీఈ --స్మార్ట్‌బ్రిడ్జ్ మధ్య అవగాహన ఒప్పందం

### విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21 ...

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల, స్మార్ట్‌బ్రిడ్జ్ సంస్థ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు, అనుభవాత్మక అభ్యాస (ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్) కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఒప్పందం ఓయూ సీఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో స్మార్ట్‌బ్రిడ్జ్ తరఫున వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్) ఎస్. శ్రీదేవి, లీడ్ యాక్సిలరేటర్ (రోబోటిక్స్ ఌ ఐఓటీ) డా. డి. నరేందర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిద్ధాంతపరమైన విద్యతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని అందించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో వారు సిద్ధమవుతారని పేర్కొన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ వ్యవస్థాపకుడు, సీఈఓ కె. అమరేందర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం పరిశ్రమలు--విద్యా సంస్థల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే ముఖ్యమైన ముందడుగుగా




నిలుస్తుందని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ నిపుణుల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులు, పరిశ్రమ ఆధారిత శిక్షణా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు పెరగడంతో పాటు వారి వృత్తి అభివృద్ధికి కూడా గణనీయమైన దోహదం అందనుంది.

# రాయికల్ లో మండల స్థాయి క్రీడలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

జగిత్యాల జిల్లా రాయికల్ లోని బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాయికల్ మండల స్థాయి క్రీడలను నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మండల విద్య అధికారి చిరంజీవులు తెలిపారు. ఇందులో బాలురకు వాలీబాల్, చెస్,షాటప్పుట్ , బాలికలకు ఖో ఖో, చెస్,షాటపుట్ ,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కటకం రవి మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసికోల్లసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని, గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్మనోహర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఏం.పి.ఓ. సుష్మ మాట్లాడుతూ క్రీడల్లో ముందున్న వారు చదువులో కూడా ముందుంటారని అన్నారు.

### క్రీడల విజేతలు

బాలుర విభాగంలో వాలీబాల్ ప్రథమ రామాజీపేట, ద్వితీయ రాయికల్, చెస్ ప్రథమ మనీష్, ద్వితీయ అఖిలేష్, షాటపుట్ ప్రథమ రమేష్ , ద్వితీయ ఉదయ్, బాలికల విభాగంలో ఖో ఖో ప్రథమ అల్లీపూర్, ద్వితీయ రాయికల్, చెస్ ప్రథమ చైత్ర, ద్వితీయ శాన్వి, షాటపుట్ లో ప్రథమ శశి ప్రియ, ద్వితీయ అర్చన లు గెలుపొందారు. గెలుపొందిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోవార్డు కాన్సిలర్లు శ్రీధర్, రాకేష్ నాయక్,



ఎస్.జి. ఎఫ్. మండల కన్వీనర్ క్రిష్ణ ప్రసాద్.,సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, పి డి లు రాజగోపాల్, గంగాధర్, రమేష్, రాజేందర్ లు పాల్గొన్నారు.

# ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పరిధిలోని అంగన్వాడి కేంద్రాలు తేదీ 21-05-2026 రోజున రాయికల్ వైస్ చైర్ మెన్ తురుగ సౌజన్య శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో తల్లుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఆరు నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన చేస్తూ పిల్లల బరువులు, పొడవులు చూసినారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో కి పిల్లలను పంపాలని, ప్రీస్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుతో పునాదిలా ఉంటుందని వారి మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని, పిల్లల మేధో వికాసం మెరుగుపడడానికి, అంగన్వాడీ ప్రీస్కూల్ విద్య చాలా వరకు పిల్లలను మంచి మార్గంలో నడవడానికి ఇంతగానో తోడ్పడుతుందని ప్రైవేట్ స్కూల్ కు ధీటుగా అంగన్వాడి బోధన ఉంటుందని, నర్సరీ ఎల్కేజీ ,యూకేజీ డ్రాయింగ్ పిల్లలకి నేర్పబడుతుందని, గవర్నమెంట్ విద్యాబోధన టీచర్లు ట్రైనింగ్ లతో నేర్చుకుని పిల్లలకి విద్యను అందిస్తారు కాబట్టి ప్రైవేట్ స్కూల్లో విద్యా కన్నా గవర్నమెంట్ స్కూలు విద్యా పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపినారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఇంట్లో ఓ.ఆర్.ఎస్ తప్పనిసరి వాడాలని ఉదయం 10:00 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు పిల్లలు కానీ పెద్దలు కానీ బయటకు రావద్దని, ఒకవేళ తప్పనిసరి రావాలని వచ్చినప్పుడు బయటకు వెళ్లిన సమయంలో కచ్చితంగా గొడుగును ఉపయోగించాలని నార్మల్ వాటర్ కన్నా ఓఆర్ఎస్ వాటర్



ని ఎక్కువ శాతం వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ అంగన్వాడి కేంద్రాలు రాయికల్ మినీ, 01,ఎ×××, తనిఖీ నిర్వహించడం జరిగింది. అనంతరం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కటకం రవీందర్ ని, వైస్ చైర్మన్ తురుగా సౌజన్య ( శ్రీధర్ రెడ్డి), కమిషనర్ మనోహర్ గౌడ్, ఎంపీడీవో బింగి చిరంజీవిని, తహసీల్దార్ నాగార్జున ని కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ జయప్రద, సూపర్వైజర్ మమత, పద్మావతి పాల్గొనడం జరిగింది.

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా



గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకల వల్ల మామూలుగా నిర్మించుకునే ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్‌ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో “మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్” అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ూవతీంశీఱఖశ్రీ ూశ్రీఱఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ువఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు,

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ఢమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా